


# నవభూమి వరంగల్

అనుబంధం

07 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## రైస్,రెడ్ చిల్లి,గ్రానైట్ ఎగుమతుల

# పెంపుకు చర్యలు



**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 6, నవభూమి:** గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఎగుమతుల ప్రోత్సాహ కమిటీ యాక్షన్ ప్లాన్ సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా నుండి ఎగుమతులను పెంపొందించడానికి ప్రత్యేకమైన కార్యాచరణ, ప్రణాళికను సిద్ధం చేయాలని, ఉత్పత్తి అయ్యే రెడ్ చిల్లి, గ్రైనేట్, రైస్ తదితర ముడి సరుకుల ఎగుమతులను మరింత పెంచడానికి పరిశ్రమల శాఖ వ్యాపారులు కృషి చేయాలని సూచించారు. అందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ ప్రకారం, రైస్, రెడ్డి చీల్లి, గ్రైనేట్ తదితర వ్యాపారాలకు సంబంధించి విభాగాల వారీగా సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కమిటీల ద్వారా జిల్లాలో ఉత్పత్తి అయ్యే ముడి సరుకులను మరింత వ్యాపార అభివృద్ధి చేయుటకు తీసుకోవలసిన చర్యల పై సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ అనుబంధ వ్యాపారాలు రైస్, పామ్ ఆయిల్, మిర్చి పంట, ఉత్పత్తులు ఎగుమతి చేయాలని సూచించారు,జిల్లాలో 70రైస్ మిల్లులు, 11 స్టోన్ క్రషర్స్, 3 చిల్లి ప్రాసెసింగ్ యూనిట్స్ , 6 కాటన్ జిన్నింగ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 5 కోల్డ్ స్టోరేజీలు , 50 గ్రైనేట్ మైనింగ్ ల ద్వారా వ్యాపార అభివృద్ధి చేయాలని, జిల్లాకు సంబంధించిన ఉత్పత్తులను జాతీయ అంతర్జాతీయ రాష్ట్ర



స్థాయిలలో జరిగే ట్రేడ్ ఫెయిర్లలో ప్రదర్శించాలని సంబంధిత శాఖ అధికారులకు, యజమానులకు తెలిపారు.ఈ యాక్షన్ ప్లాన్ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డిజిఎష్టి కె వి ఎస్ శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శీలం శ్రీమన్నారాయణ రెడ్డి, డి ఆర్ డి ఓ మధుసూదన రాజు, డి ఏ ఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎడి మైనింగ్ వెంకటరమణ, డి హెచ్ ఓ మరియాన్న, రైస్ మిల్లర్లు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## కాటారం మండల కేంద్రంలో

# ఇసుక లారీ బీభత్సం





## కుల గణన సర్వేను పారదర్శకంగా శాస్త్రీయంగా

# నిర్వహించాం

◆ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**కాటారం,ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టిన కుల గణన పై ప్రతి పక్షాలు ప్రజల్ని తప్పు దోవ పట్టించొద్దని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో కోరారు. ఇది రాజకీయాలు చేసేందుకు సరైన సమయం కాదంటూ ప్రతిపక్షాలకు హితవు పలికారు.కుల గణన సర్వేను అత్యంత పకడ్బందీగా నిర్వహించాం అని అన్నారు.పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ ఇంటింటి కెళ్లి వివరాలను సేకరించాం అన్నారు.ఆ సమాచారం ఆధారంగానే నివేదికను రూపొందించామని, అయినా కొందరు పని గట్టుకుని నిరాధార ఆరోపణలు చేస్తూప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను అశాస్త్రీయంగా నిర్వహించిందని,పారదర్శకతకు పాతరేసి తప్పుల తడకగా నివేదికను తయారు చేసిందని పేర్కొన్నారు.సర్వే చేయించిన వారు ఆ వివరాలను ప్రజల ముందు పెట్టలేక పోయారన్నారు.శాసనసభలో పెట్టే సాహసం చేయలేదు.ఆ సర్వేకు ఎటువంటి ప్రామాణికత లేదు.అయినా దాని ప్రస్తావన 9 ఏళ్ల తర్వాత ఇప్పుడు తెస్తున్నారు. ఆ తప్పును మేం సరిదిద్దాం. అందుకు మమ్మల్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం ఎంత వరకు సమంజసం అంటూ ప్రశ్నించారు.ప్రతిపక్షాలు బీసీలపై ఇప్పుడు కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాయనీ అన్నారు.ఇప్పటికీ, ఎప్పటికీ బీసీలకు అండగా నిలబడేది కాంగ్రెస్ పార్టీనే,మాటల్లో కాదు, చేతల్లో చేసి చూపిస్తాం అని తెలిపారు.రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకు రూపొందించిన బీసీ డిక్లరేషన్ ను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతామని, ఇందులో ఎలాంటి సందేహం లేదు' అని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కచ్చితంగా కేటాయిస్తాం అన్నారు.కాంగ్రెస్ కు బీసీల పట్ల ఉన్న చిత్త శుద్ధిని నిరూపించు కుంటామని,మరి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ మాట చెప్పగలవా అంటూ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రశ్నించారు.రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేయలేని ఎన్నో పనులను ఏడాదిలోనే మేం చేశామని, అందులో కుల గణన కూడా ఒకటనీ,అది చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక నిరాధార ఆరోపణ లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని అన్నారు.వారికి బీజేపీ నేతలు కూడా వంత పాడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చు తామని ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని ప్రజలను కోరుతున్నామన్నారు.మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహాలు సృష్టించొద్దు అని ప్రతిపక్షాలకు సూచించారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్





**కాటారం,ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కొండపర్థి రమేష్ తండ్రి సమ్మయ్య చారి అనారోగ్య కారణాల తో ఇటీవల కాలంలో మృతి చెందగా గురువారం రోజున మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్టా మదూకర్ వారి కుటుంబాన్ని పరామర్శించి, సమ్మయ్య చారి చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు జక్కు రాకేష్,కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిల్లా కిరణ్, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు వూర వెంకటేశ్వర్ రావు,మందల లక్ష్మారెడ్డి,బాసాని రవి, పొట్ల ఎల్లయ్య,జక్కు శ్రావన్ కుమార్,వంగల రాజేంద్రచారీ,తైనేని సతీష్,చీమల వంశీ,కాటారపు రాజమౌగిలి,మెడిగడ్డ దుర్గారావు,చకినాల ప్రశాంత్,అట్టెం పోచయ్య,ఎండీ షీరాజ్,ఎండీ మున్నా,గంట సమ్మయ్య,పోడేటి లింగయ్య,రాజు పటేల్,బొడ్డు సుధాకర్,రామిల్ల రాజు,జాగిరి ఆచన్,ఎంతుర్తి రాజకుమార్,అనుమల రమేష్,బోడ తిరుపతి,చందా శ్రీనివాస్,ఓలపు శ్రీనివాస్,బొడ్డు మదూకర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు సహాయ ఉపకరణముల శిబిరం నిర్వహణ

### జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్

**జనగామ నవభూమి ఫిబ్రవరి 06** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు ఆలింకో, హైదరాబాద్ వారి సహకారంతో దివ్యాంగులువయోవృద్ధులకు జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయాల సముదాయము రూమ్ నెంబర్ 6 నందు గురువారం సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరం నిర్వహించడం జరిగిందనీ జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారిణి తెలిపారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఈ ఎంపిక శిబిరానికి జనగామ రూరల్, మునిసిపాల్టీ లింగాలఘనపూర్ తరిగొప్పుల నర్మెట బచ్చన్నపేట మండలాల దివ్యాంగులు వయోవృద్ధులు మొత్తం 80 మందికి పైగా సహాయ ఉపకరణములు ఎంపిక శిబిరంలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందనీ తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాల నుంచి 230కి పైగా సహాయ ఉపకరణములు ఎంపిక శిబిరంలోదరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.ఈకార్య క్రమంలో ఆలింకో కంపెనీ అధికారులు రష్మీ రంజన్ శెట్టి, రాజబాబు, అభిషేక్, అఖిలేష్, సిడిపిఓ రమాదేవి, సీనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రాజు సదానందం, సుధాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




### కాటారం మండల కేంద్రంలో

# ఇసుక లారీ బీభత్సం

- బాధితుని కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని మండల కేంద్రంలో ప్రతిపక్ష నాయకుల రాస్తారోకో,ధర్నా
- తోట.రవి అనే వ్యక్తి రెండు కాళ్ళు అక్కడికక్కడే విరిగి తీవ్ర రక్తస్రావం
- బైక్‌ను డీకొట్టి ముందుకు దూసు కెళ్లిన ఇసుక లారీ











**కాటారం,ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గురువారం రోజున ఉదయం ఇసుక లారీ ఢీ కొని ఒక వ్యక్తి రెండు కాళ్లు విరిగిన ఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే కాటారం మండలం గారెపల్లి గ్రామం సబ్ స్టేషన్ పల్లెకు చెందిన తోట రవి నిత్యావసర సరుకుల నిమిత్తం గారెపల్లి ప్రధాన చౌరస్తా కు రాగ బొమ్మాపూర్ ఇసుక క్వారీ నుండి హైదరాబాదుకు ఇసుకను తరలిస్తున్న లారీ రవి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీ కొట్టి,దూసుక పోవడం తో తోట రవి రెండు కాళ్ళు అక్కడికక్కడే విరిగి తీవ్ర రక్త స్రావం జరిగింది.స్థానికులు,పోలీస్ ల సహాయంతో అంబులెన్స్ లో భూపాలపల్లి లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండడంతో భూపాలపల్లి లోని వైద్యులు వరంగల్ లోని ఏంజిఏం ఆసుపత్రికి తీసుక పోల్సిందిగా సూచించడంతో వరంగల్ కు తరలించారు.లారీ డ్రైవర్ అప్రమత్తత వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలియజేసారు. లారీ డ్రైవర్ ప్రస్తుతం మందు మత్తులో ఉండడం తోనే ఈ ప్రమాదం జరిగిందని,లారీ బైక్ ను డీ కొట్టడంతో డ్రైవర్ లారీ ఆపకుండా అతి స్పీడ్ తో వెళ్లి పోయాడని స్థానికులు తెలిపారు.పరిస్థితి గమనించిన స్థానికులు,పోలీస్ లు లారీని వెంబడించి మద్దులపల్లి పోలీస్ చెక్ పోస్ట్ వద్ద ఇసుక లారీ నీ,డ్రైవర్ ను అదుపు లోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సంధర్భంగా ప్రతి పక్షాల నాయకులు,బాధితుని కుటుంబ సభ్యులు,బంధువులు,స్నేహితులు కలిసి రోడ్ పై బైఠాయించి ధర్నా చేపట్టారు.సుమారుగా రెండు గంటల పాటుగా ట్రాపిక్ అంతరాయం ఏర్పడింది. పోలీస్ సిబ్బంది వచ్చి ధర్నాను విరమింప చేయగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా,పోలీస్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాను మరింత ఉధృతం చేసారు.చివరకు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ సంఘటనా స్థలానికి వచ్చి బాధితుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇసుక క్వారీ,లారీ ఓనర్ తో మాట్లాడి నష్ట పరిహారం ఇప్పిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.ప్రతి పక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇసుక లారీ లతో ఎంతో మంది సామాన్య ప్రజలు బలి అవుతున్నారని,ఇసుక లారీల కొరకు కాటారంలో బైపాస్ ఏర్పాటు చేయాలని,ఈ రోజు ఇసుక లారీ డీ కొట్టి రెండు కాళ్ళు విరిగిన తోట రవి కుటుంబా నికి కోటి రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాటారం మండల కేంద్రం మీదుగా ఇసుక లారీలు పోవడానికి ఇంతకు ముందు పెట్టిన విధంగా ఒక సమయం కేటాయించాలని,మండల కేంద్రం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది కాబట్టి రాత్రి 9 తర్వాత ఇసుక లారీ లకు అనుమతి ఇచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని మండల కేంద్రం లోని ప్రజలు, వ్యాపారస్తులు కోరుతున్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎలక్షన్ కంటే ముందు ఇసుక క్వారీ లను బంధు చేయిస్తా అని మాటలు చెప్పి గెలిచి గద్దె కెక్కిన ఎమ్మెల్యే తర్వాత ఆ ఊసే లేదని, ప్రజల గురించి పట్టించు కోవడమే లేదని ధ్వజమెత్తారు.ఇప్పటికైనా ఇసుక లారీ లను అదుపు చేసి సామాన్య ప్రజల పట్ల జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీ నీ సీజ్ చేసి లారీ పై,డ్రైవర్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అభినవ్ తెలిపాడు.

## వీఆర్ఏ తాళ్ళపెల్లి ఉదయ్ భౌతికదేహానికి నివాలర్పించిన పల్లా

- బీఆర్ఎస్ నేత జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

**పాలకుర్తి నవభూమి జనవరి 06** జిల్లాలోని దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో బుధవారం జరిగిన యాక్సిడెంట్ లో తాళ్లపెల్లి ఉదయ్ మరణించగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25వేల ఆర్థిక సహాయం అందజేసి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ గౌడ్, నియోజకవర్గం యుత్ అధ్యక్షులు గడ్డం రాజు, ఏఎంసీ డైరెక్టర్ కుతాటి నరసింహులు, మండల యూత్ నాయకుడు బానోత్ నవీన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## మంద పద్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన -మండల నాయకులు



**రాయపర్తి ఫిబ్రవరి 6 (నవభూమి ):**రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మంద అశోక్ తల్లి మంద పద్మ ఈ రోజు అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి అంతిమ యాత్రలో పాల్గొని, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించిన.రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు కార్డురి రత్నాకర్ రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య, పార్టీ ముఖ్య నాయకులు కార్డురి బాపు రెడ్డి, పొన్నం సతీష్, ఇంతల కుమార్, సామ్రాట్,తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

### నస్తూరుపల్లి గ్రామ పంచాయతీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన అధికారులు

**కాటారం,ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని నస్తూరుపల్లి గ్రామ పంచాయతీలో త్రాగు నీటి సమస్యల పట్ల గురువారం రోజున మండల అధికారులు పర్యవేక్షించారు. నస్తూరుపల్లి గ్రామ పంచాయతీలో మండల అధికారులు వాడవాడన తిరుగుతూ త్రాగు నీరు సరఫరా,భగీరథ వాటర్,వాటర్ ట్యాంక్ లు,బోర్ వెల్ లను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ప్రజలు నుండి నీటి సరఫరా పై వచ్చిన పిర్యాదు ల మేరకు అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టి ఆయా గ్రామాల్లో నీటి సరఫరా అయ్యే విధంగ చర్యలు తీసుకుంటానని తెలియజేసారు.రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నట్లు మండల పంచాయతీ అధికారి వీరస్వామి తెలిపాడు.తాగునీటి పథకాలకు పరిశీలించి,రక్షిత నీటి పథకాలు,పైప్ లైన్ ల లీకేజీ లపై ఆరా తీశారు.చెడిపోయిన చేతి పంపులు, బోర్లను సందర్శించి మరమ్మతుల పై గ్రామస్థులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వీరస్వామి,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ రాజశేఖర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి, మిషన్ భగీరథ సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బీసీల కుల గణన

# తప్పుల తడకగా జరిగింది

◆ కాటారం మండల బిజెపి నాయకుల ధ్వజం



**కాటారం,ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో కాటారం మండల బీజేపీ పార్టీ నాయకులు గురువారం రోజున సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ కులాల పట్ల కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కపట నాటక మాడు తోందని బిజెపి నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు.గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసాల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ సభను కామారెడ్డిలో నిర్వహించిన తీర్మానానికి కట్టుబడి,ఆ పార్టీ ఉండాలని ఆయన సవాల్ విసిరారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, సంవత్సరం గడిచినా ఎక్కడ అమలు చేయలేదని బిజెపి నాయకులు మండిపడ్డారు.రాష్ట్రంలో మూడు కోట్ల 70 లక్షల మంది జనాభా ఉండగా బీసీల జనాభా కోటి 64 లక్షల 9 వేలు ఉన్నట్లు గణాంకాలు వెల్లడించారని,అలాగే 10 శాతం ఉన్న ఓసిల జనాభా 15.89 లక్షలకు పెరగడం ఎలా సాధ్య మైందని వారు ప్రశ్నించారు.రాష్ట్రంలో మొత్తం ముస్లిం మైనార్టీల జనాభా 12.56 శాతం కాగా అందులో 10 శాతం బీసీల్లో చూపిస్తున్నారని ఆరోపించారు.బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే 50 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఎందుకు ప్రకటించడం లేదని వారు ప్రశ్నించారు.రిజర్వేషన్లు కాపాడుకునేందుకే ఓసి జనాభా 15.89 లక్షలుగా చూపెట్టారని వారు విమర్శించారు.బీసీ లకు రిజర్వేషన్లు తగ్గించి,వారికి అనేక రంగాల్లో అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తున్నారని, ముస్లిం బీసీలు ఎక్కడి నుంచి వచ్చారని బిజెపి నాయకులు ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ మంత్రులు ముఖ్య మంత్రికి భజన చేస్తూ, తమ పదవిని కాపాడుకోవడం కోసమే దృష్టి పెట్టారని, బీసీల సంక్షేమం గురించి వారికి శ్రద్ధ లేదని,కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కుల గణన సర్వేతో బీసీలకు ఒనగూరే లాభం ఏమీ లేదని కాటారం బిజెపి నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.రాబోయే రోజుల్లో బీసీలకు అన్యాయం చేస్తే తమ పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి,మండల కార్యదర్శి వేముల లింగయ్య, జిల్లా నాయకులు బొంతల రవి ముదిరాజ్,ఇంజాపూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంబాభిషేక ఉత్సవాలను

# వైభవంగా నిర్వహించాలి

◆ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

◆ అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచన



**కాటారం,ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానంలో జరిగే మహా కుంభాభిషేక ఏర్పాట్లను ముఖ్యంగా గోపురాల పనులను మెట్ల మార్గం ద్వారా పైకి ఎక్కి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు.ఆలయ పరిసరాలలో జరుగుతున్న పనులను కలెక్టర్ కు ఆలయ ఈవో ఎస్.మహేష్ వివరించారు. కుంభాభిషేకానికి మూడు రోజుల్లో దేవాలయంలో జరిగే పూజల వివరాలను ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ కలెక్టర్ తెలియజేశాడు.ఈ సందర్భంగా ఈఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మహా కుంభాభిషేఖం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కాళేశ్వరం దేవస్థానంలో ఫిబ్రవరి 7,8,9 తేదీల్లో జరిగే మహా కుంభాభిషేకం కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.వచ్చే భక్తులకు అనుకూలంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.దాదాపు 42 సంవత్సరాల తరువాత జరుగుతున్న కార్య క్రమానికి చాలా ప్రాధాన్యత ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మొదటి కార్యక్రమం అని,భవిష్యత్తులో ఇతరదేవాలయాల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి అవకాశం ఉందని విజయవంతం చేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు.ఈ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.భక్తులు,యంత్రాంగం పరస్పర సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయ ప్రధాన గోపురం ముందు భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.భక్తులు కార్య క్రమం వీక్షించేందుకు వీలుగా ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తులు రద్దీ నియంత్రణ,క్యూ పాటించడానికి వీలుగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,దేవాలయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు,డిప్యూటీ కమిషనర్ సుమలత,డిపిఓ నారాయణరావు,ఇరిగేషన్ ఈఈ తిరుపతి,పిఆర్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు,డిపిఆర్వో శ్రీనివాస్,కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య,తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్,ఎంపీడీవో వెంకటేశ్వర్లు,దేవస్థానం ఈఓ మహేష్,ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ మూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.



## అడ్వాంట సీడ్స్ కంపెనీ వారి మిర్చి పంట క్షేత్ర ప్రదర్శన



**కాటారం,ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో తడుకల రాములు అను రైతు యొక్క మిర్చి తోటలో గురువారం అడ్వాంట సీడ్స్ గోల్డెన్ వండర్ రకం మిర్చి పంట పైన క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.సుమారుగా 200 మంది రైతులు ఈ ప్రదర్శనను తిలకించారు.ప్రస్తుత వాతావరణాన్ని చీడ పీడలు తట్టుకొని,పంట ఏపుగా పెరిగి మంచి కాపు వచ్చిందని పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కంపెనీ మేనేజర్ మనోజ్ చౌదరి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన నమ్మకమైన గోల్డెన్,వండర్ విత్తనాలు ఎంచు కోవాలని,అదిక దిగుబడి పొందడానికి సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్య క్రమంలో కంపెనీ నేషనల్ మేనేజర్ అమూల్ శర్మ,జోనల్ మేనేజర్ వసంతన్,క్రాప్ మేనేజర్ విక్రమ్,డిస్ట్రిబ్యూటర్లు కటకం అశోక్, కడార్ల శంకర్,డీలర్లు సంపత్,రాజ్ కుమార్,రాజబాబు,శేఖర్,క్రాంతి కుమార్,రాకేష్, మనోజ్,కంపనీ ప్రతినిది తోట సమ్మయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

## కొడకండ్ల ఎఫ్ఎస్సీ వైస్ చైర్మన్ సతీమణి హాస్పిటల్ చికిత్స పొందుతుండగా పరామర్శించిన ఎర్రబెల్లి

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి జనవరి 06** హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్‌లో కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన ఎఫ్ఎస్సీ వైస్ చైర్మన్ మేటి సోమ రాములు భార్య పద్మ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా,గురువారం బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విషయం తెలుసుకొని హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య విషయాలు తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

## పాఠశాల బస్సులను విద్యార్థులకు మాత్రమే ఉపయోగించాలి

### భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని మహమ్మద్



**భూపాలపల్లి,ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో గల పాఠశాల బస్సులు స్కూల్ పిల్లలను మాత్రమే తరలించడానికి ఉపయోగించాలని ,చాలా చోట్ల శుభ కార్యాలకు ఉపయోగిస్తున్నారని,ఒకవేళ పట్టుబడి కేసు అయితే కఠిన చర్యలు తప్పవని, వాహనం వెంట అన్ని పత్రాలు కలిగి ఉండాలని జిల్లాలోని పాఠశాల యాజమాన్యాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని మహమ్మద్ తెలియజేశాడు. స్కూల్ బస్సు నడిపే డ్రైవరు కనీసం ఐదు సంవత్సరాలు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ పై అనుభవం కలిగి ఉండాలని,లేని యెడల మోటార్ వాహన చట్టం ప్రకారం సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు.మీ వాహన పన్నులు సకాలంలో చెల్లించాలని,అన్ని పత్రాలు కలిగి ఉండాలని,లేనియెడల కేసు చేస్తే రెండు వందల శాతం అదనపు రుసుము చెల్లించాల్సి వస్తుందని సాధారణ వాహన యజమానులకు జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని మహమ్మద్ సూచించారు.

### ఆరు నెలల మందులతో

# క్షయ వ్యాధి పూర్తిగా నయం





**మహబూబాబాద్ నవభూమి:** జాతీయ క్షయ నివారణపై గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో క్షయ వ్యాధి నోడల్ పర్సన్స్, ల్యాబ్ టెక్నీషియన్లు, టీబీ సూపర్వైజర్లతో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు వారాల నుంచి దగ్గు ఉన్నవారు తక్షణమే తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ప్రతి నెల స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి, క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, వ్యాధిగ్రస్తులు ఆరు నెలలు మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. అలాగే, క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రతి నెల రూ.500 అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజల్లో ఈ వ్యాధిపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఆయన అన్నారు.అదే విధంగా, పుట్టగానే బీసీజీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయాలని, ప్రతి ఆశ కార్యకర్త, ఆరోగ్య కార్యకర్తలు ప్రజల్లో వ్యాప్తి నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, కె.వి. రాజు (హెల్త్ ఎడ్యుకేటర్), హెచ్.ఈ.వో. రామకృష్ణ, నీలిమ, శ్వేత, అశోక్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### బాలికలు చదువుతోపాటు క్రీడలు, ఆర్థిక అభివృద్ధి,

# స్వయం రక్షణలో ముందుండాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో





**మహబూబాబాద్ (నవభూమి):** జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, చదువుతోపాటు క్రీడలు, సామాజిక అంశాలు, ఆర్థిక అభివృద్ధి, స్వీయ రక్షణలో నైపుణ్యం సంపాదించాలని సూచించారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను నిర్దేశించుకుని, విజయం సాధించేలా కృషి చేయాలని, అధికారులంతా బాలికల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని తెలిపారు.జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బేటి బచావో, బేటి పడావో నినాదంతో పోస్టర్లు ఆవిష్కరించారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, భిక్షాటన, భ్రూణ హత్యలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని, ఈ సమస్యలపై సమాజంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ జి. నాగవాణి, డిఇఓ రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, డి ఆర్ డి ఓ మధుసూదన రాజు, సిడబ్ల్యుసి సభ్యులు డేవిడ్, అశోక్ కుమార్, డిడబ్ల్యుఓ ధనమ్మ తదితరులు జాతీయ బాలిక దినోత్సవం ప్రాముఖ్యతపై ప్రసంగించారు.అంతకుముందు బాలికలు మహిళా, బాలికా సంరక్షణపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికలను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓలు నిలోఫర్, శిరీష, ఎల్లమ్మ, రాజ్యలక్ష్మి, లక్ష్మి, కమల, విజయలక్ష్మి, ఇందిరమ్మ, సఖి సెంటర్ నిర్వాహకులు, ఇతర అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



